www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
14 అక్టోబర్ 2023

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## ఆశీర్వదించండి..అవకాశం ఇవ్వండి

- యువనేత నీలం మధు ముదిరాజ్

2



## అక్రమంగా మట్టి రవాణా

- వెలుగులోకి వస్తున్న మట్టి మాఫియా
- చీకటి పడితే చాలు రవాణా మొదలు
- టిప్పర్ లోడ్ మట్టి 9వేలు.?

3



## బతుకమ్మ ఉత్సవం మాత్రమే కాదు ఉద్యమ పోరాట రూపం కూడా

బహుజన బతుకమ్మ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా జరిగే బహుజన బతుకమ్మ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ నుంచి మొదలైంది

2



## 9 వేల కోట్ల రూపాయలతో పటాన్ చెరు సమగ్ర అభివృద్ధి

- ఓటు అడిగే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపు

3




- గుమ్మడిదలలో గడప గడపకు కాంగ్రెస్
- హస్తం నేతకు హారతులు–తో ఘన స్వాగతం
- కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగిరెడ్డి గూడెం వాసులు

# గ్రామాల బాట పట్టిన కాంగ్రెస్ నేత కాట

## కాంగ్రెస్ 'ఆరు గ్యారంటీ' పథకాల ప్రచారం





**పటాన్ చెరు-విశాలభారతి :**

కాంగ్రెస్ పార్టీ పటన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గ్రామాల బాట పట్టారు. నిత్యం నియోజకవర్గంలోని ఓ ప్రాంతంలో తిరుగుతు న్నారు. గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా గుమ్మడిదల గ్రామంలో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలు కాట శ్రీనివాస్ గౌడ్ కు హారతులు పట్టి ఘనంగా స్వాగ తించారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లా డుతూ ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య మని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ను మోసగించిందని విమర్శించారు. తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, జరగబోయే ఎన్నికల్లో పటాన్ చెరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని చెప్పారు. నిండు మనసుతో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కాట శ్రీనివాస్ గౌడ్ ప్రజలను కోరారు. నాగిరెడ్డిగూడెం గ్రామస్తు లు కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో పీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల్ ప్రెసి డెంట్స్ నర్సింగ్ రావు, వడ్డె క్రిష్ణ, సుధాకర్ గౌడ్, ఎంపీపీ రవీందర్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఎం పీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, జనరల్ సెక్రటరీలు నరసింహ రెడ్డి, బాలక్రిష్ణ, శ్రీను, సర్పంచ్ నీలమ్మ, ఉప సర్పంచులు రాజు, బాసిరెడ్డి, సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, సంగారెడ్డి జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, సంగారెడ్డి జిల్లా ఐఎన్ టియుసి ప్రె సిడెంట్ నరసింహ రెడ్డి, సంగారెడ్డి జిల్లా కన్వీనర్ వాజీద్, మాజీ ప్రెసిడెంట్ వీరారెడ్డి, మున్సిపాలిటీ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, అసెంబ్లీ ఎస్సి సెల్ ప్రెసిడెం ట్ మహేష్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, జయశంకర్ గౌడ్, భాస్కర్, కిష్టాగౌడ్, రవి, మహిపాల్ రెడ్డి, శంకర్, వాసుదేవ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రాజు, బిసి సెల్ శంకర్, ఎస్సి సెల్ భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకలు, కార్యకర్తలు, కె.ఎస్.జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

### మీ ఊరి బిడ్డను..

## ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి

- జెండా ఏదైనా..సబ్బండ వర్గాల సంక్షేమమే ఎజెండా
- ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్

2





## మెస్ తినక పోయిన బిల్ ఎలా?

- రాస్తారోకో చేసిన పీహెచ్డీ గర్ల్స్,
- భారీగా ట్రాఫిక్ జామ్
- సర్ది చెప్పిన పోలీసులు
- నిబంధనల ప్రకారమే.. డైరెక్టర్ డా.కల్యాణలక్ష్మి

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వ విద్యాలయం పీహెచ్డీ విద్యార్థినిలు (గర్ల్స్), శుక్ర వారం సాయంత్రం ఓయూలో తమ వసథిగృహం ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు మాట్లాడుతూ మేము మెస్

..మిగతా 2 లో



ప్రగతి భవన్ లో రాష్ట్ర మంత్రి వర్యులు కేటీఆర్, హరీష్ రావులను మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఎంపీపీ వై.రవీందర్ యాదవ్.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ శ్రీ సాయి ఆర్టీసీ కాలనీ పార్క్ స్థలంలో స్లాబ్ వేయించి నాణ్యతను పరిశీలించిన డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## గౌతమ్ పోట్రు కలెక్టర్ కు స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, అధికారులు



**శామీర్ పేట్, విశాలభారతి:** మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్గా గౌతమ్ పోట్రును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన జిల్లా కలెక్టరేట్ ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్గా వచ్చిన గౌతమ్ పోట్రు సెర్ప్ సీఈవోగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆయన జిల్లా కలెక్టర్తో పాటు జిల్లా ఎన్నికల అధికారిగా విధులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్కు జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, జిల్లా స్థాయి అధికారులు పుష్పగుచ్ఛాలు అందచేసి స్వాగతం పలికారు.



## మంచిరెడ్డి గెలుపు కోసం ప్రత్యేక పూజలు

**తుర్కయంజాల్, విశాలభారతి :** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి నాల్గోసారి భారీ మెజార్టీతో గెలవాలని కోరుకుంటూ తుర్కయంజాల్ మాజీ సర్పంచ్ చెవుల దశరథ సోమశిల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరని, భారీ మెజారిటీతో గెలిపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే కిషన్ రెడ్డికి మరోసారి టికెట్ ను ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించడం పట్ల దశరథ హర్షం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని కిషన్ రెడ్డి అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేసిన ప్రజానాయకుడని, నియోజకవర్గ ప్రజలు కిషన్ రెడ్డి వెంటే ఉన్నారని స్పష్టం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలోనే అధిక మెజార్టీతో మంచిరెడ్డి కిషన్ రెడ్డిని ప్రజలు గెలుపించుకోవడం ఖాయమని తెలిపారు. నియోజకవర్గంలో కిషన్ రెడ్డిని ఢీకొనే సత్తా ఏ పార్టీకి లేదని, అసలు కొన్ని పార్టీలకు అభ్యర్థులు కరువయ్యారని విమర్శించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసిన గొప్పనాయకుడు కిషన్ రెడ్డి అని అన్నారు. ప్రజలంతా మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని దశరథ కోరారు. మాజీ వార్డ్ సభ్యులు బొడ్డు శ్రీనివాస్, చెవుల నరేందర్, చందు పాల్గొన్నారు.





## మీ ఊరి బిడ్డను..ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి

- జెండా ఏదైనా..సబ్బండ వర్గాల సంక్షేమమే ఎజెండా
- ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్ వడ్డెర కాలనీల ప్రజలతో ఆత్మీయ సమ్మేళనం

**పటాన్ చెరువిశాలభారతి:** మీ ఊరు బిడ్డను..మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి. జెండా ఏదైనా సబ్బండ వర్గాల సంక్షేమమే ఎజెండా అని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం తన స్వగ్రామైన చిట్కుల్ లోని పలు కాలనీలలో గ్రామ ప్రజలతో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సబ్బండ వర్గాల ప్రజల ఆత్మగౌరవమే ప్రధాన ఎజెండాగా ఎన్నికల బరిలో నిలిచేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. తనకు రాజకీయ ఓనమాలు నేర్పి, రాజకీయంగా ఈ స్థాయికి తీసుకువచ్చిన ప్రజల ప్రేమ, ఆప్యాయత, సహకారం ఎన్నటికీ మర్చిపోలేనన్నారు. మీ కుటుంబ సభ్యునిగా తనకు గ్రామంలోని సమస్యలన్నీ తెలుసని, సర్పంచ్ గా సమస్యలను పరిష్కరించానని అన్నారు. దీవించి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే చిట్కుల్ గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ నెల 16 నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా చేపడుతున్న పాదయాత్రకు మీ ఆశీస్సులు, దీవెనలు కావాలని విజ్ఞప్తి చేశారు. బహుజనులను అన్ని పార్టీలు విస్మరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందరం ఏకమై మన సత్తా నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బడుగు బలహీన వర్గాలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం దొరికినప్పుడే మనందరికీ సమ న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటేశ్, రాజ్ కుమార్, మురళీ, మంజలి శ్రీనివాస్,శాంత్ కుమార్, పీట్ల లక్ష్మణ్, మంజలి యాదయ్య, ముద్దంగుల వెంకటేష్, బరంబస్, సుబ్బారావు, తాతారావు, మంజలి హనుమంతు, కాలనీవాసులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవం మాత్రమే కాదు ఉద్యమ పోరాట రూపం కూడా

**ప్రజా గాయని విమలక్క**



**సికింద్రాబాద్, విశాలభారతి:** బహుజన బతుకమ్మ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా జరిగే బహుజన బతుకమ్మ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ నుంచి మొదలైంది ఈ సందర్భంగా ప్రజా గాయని అరుణోదయ అధ్యక్షురాలు కామ్రేడ్ విమలక్క మాట్లాడుతూ. సామ్రాజ్యవాదపు విషపు కౌగిలిలో చిక్కి ధ్వంసమవుతున్న ప్రజా సంస్కృతిని నిలబెట్టడానికి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి కారణంగా రోజురోజుకు పెరుగుతున్న ఆకలి, అసమానత, పేదరికం, నిర్బంధం, అఘాయిత్యాలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా బహుజన బతుకమ్మ ఊరూరున ప్రజలకు చైతన్య దీపిక నందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనేకమంది మహిళలు పూలతో పెద్చిన బతుకమ్మలను కాలేజీ ముందు ఆవరణలో పెట్టి బతుకమ్మ సంబరాలు ఆడారు. మరి కొంతమంది మహిళా కళాకారులు డప్పులతో తమ కళా ప్రదర్శన నిర్వహించారు. ప్రజలను ఆట మాటలతో చైతన్యపరుస్తూ ఆసాంతం కార్యక్రమం ఉల్లాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, అధ్యాపకులు, ప్రజాసంఘాల నాయకులు, కళాకారులు అనేకమంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అమరుడు గద్దరన్న కుమార్తె వెన్నెల, యూనివర్సిటీ ఆచార్యులు హెడ్ ప్రో. కాసిం,ప్రో. కొండా నాగేశ్వర్, డాక్టర్ దుబ్బా రంజిత్ డాక్టర్ నలిగంటి శరత్,ససుగుల. రంజిత్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మెస్ తినక పోయిన బిల్ ఎలా ?

- రాస్తారోకో చేసిన పీహెచ్డీ గర్ల్స్,
- భారీగా ట్రాఫిక్ జామ్
- సర్ది చెప్పిన పోలీసులు
- నిబంధనల ప్రకారమే.. డైరెక్టర్ డా.కల్యాణలక్ష్మి





**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వ విద్యాలయం పీహెచ్డీ విద్యార్థినిలు (గర్ల్స్), శుక్రవారం సాయంత్రం ఓయూలో తమ వసతిగృహం ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు మాట్లాడుతూ మేము మెస్ తినక పోయిన కొందరికి మెస్ బిల్స్ రావడం ఎంతవరకు సమంజసం కాదన్నారు. ఇక మా పీహెచ్డీ విద్యార్థులకు టెక్నాలజీ విద్యార్థులతో కలిపి మెస్ కాకుండా పీహెచ్డీ వారికి ప్రత్యేకంగా మెస్ ఏర్పాటు చేయాలని కోరారు. పీహెచ్డీ అంశలపై ల్యాబ్స్ వెళ్లి ఒకొక్క సారి తాము ఆలస్యంగా మెస్ రావడం తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అని అందుకు ప్రత్యన్మయంగా రూమ్స్ కు ముందే మెస్ తీసుకు పోయేందుకు వేసులుబాటు కల్పించాలని కోరారు. అధికారులు రావాలని తమ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాస్తారోకో చేస్తున్న విద్యార్థులను పోలీసులు సర్ది చెప్పి వీసీ ని కలిసేందుకు ప్రయత్నాలు చేయగా వారి ప్రయత్నాలు ఫలించలేదు. ఈ సందర్భంగా ఓయూలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ విషయం లేడీస్ హాస్టల్ డైరెక్టర్ డా.కల్యాణ లక్ష్మి వివరణ కోరగా నిబంధనల ప్రకారము విద్యార్థులు నడుచుకోవాలని, దసరా పండుగ అనంతరం వారి సమస్య పరిష్కరానికి కృషి చేస్తానని ఆమె చెప్పారు.వీరికి మద్దతు గా నిలిచిన నరసింహ, చంద్రశేఖర్ లను పోలీసులు అరెస్ట్ చేశారు.





# అక్రమంగా మట్టి రవాణా

- వెలుగులోకి వస్తున్న మట్టి మాఫియా
- చీకటి పడితే చాలు రవాణా మొదలు
- టిప్పర్ లోడ్ మట్టి 9వేలు.?
- నిద్రమత్తులో రెవెన్యూ సిబ్బంది

**శామీర్ పేట్ విశాలభారతి:** వారికి మట్టే బంగారం మట్టి వేల కి వెలు సంపదించిపెడుతుంటే ఎందుకు ఊరుకుంటారు.చీకటి పడితే చాలు మట్టి అక్రమ రవాణా మొదలు అయితది. బాబా గూడా లోని భూవన్ తేజ వెంచర్ కు రేరా నుండి అనుమతులు లభించలేదనే విషయం తెలుసుకున్న భూ బకాసురులు భూవన్ తేజ వెంచర్ పై కన్నేశారు. వెంచర్ లోని మట్టిని అమ్ముకుంటే కోట్ల రూపాయలు గడించవచ్చు. అందుకు మీరు కూడా మీ భూమిని మాకు అప్ప చెప్పండి అంటూ బాబా గూడాకు చెందిన మట్టి మాఫియా సందీ కు దుర్చుకోగా రాత్రివేళ 9 గంటల నుండి ఉదయం 3 నుండి 4గంటల వరకు మట్టిని తరలిస్తున్నారు. మట్టిని తరలించుకునేందుకు భువన్ తేజ వెంచర్ కు అనుమతులు వచ్చేలోగా మైనింగ్ నుండి కానీ రెవెన్యూ అధికారుల నుండి గాని ఎలాంటి అనుమతులు లేకుండానే ఇక్కడ మట్టిని అమ్ముకుంటూ అక్రమాలకు పాల్పడుతూ దానిని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్న భూ బకాసురులపై కానీ మట్టిని తరలిస్తున్న వారిని శిక్షించేందుకు ఏ అధికారి కూడా ఇప్పటివరకు భువన్ తేజ వైపు రాకపోవడంలో ఆంతర్యం ఏమిటని స్థానికులు అంటున్నారు. యదేచ్చగా ప్రభుత్వ స్థలాలలో ప్రైవేట్ భూములలో మట్టిని తవుకోవడం అమ్ముకోవడం కొత్త దంతాకు లేవనెత్తుతున్నారు.

మట్టిమఫియా మట్టిని ఒక ట్రిప్ 7వేల రూపాయల నుండి 9వేల రూపాయల వరకు విక్రయిస్తున్నారు. ఎక్కడలేని సంపాదన మట్టిలో దొరకడం చూసిన అక్రమార్కులు రాత్రుళ్ళు మొత్తం ఇదే పనికి అంకితం అయిపోయారు. ఎలాంటి అనుమతులతో వీరికి సంబంధం లేకుండా యత్తేచగ వారి ఇష్టానుసారంగా ఈ అక్రమ దందాను కొనసాగిస్తున్నారు.

**మైనింగ్, రెవెన్యూ అధికారులు నిద్రమత్తులో.....**

అధికారులు ఇప్పటికైనా స్పందించి ఇలా అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై మట్టిని డంపు చేసుకోవడానికి వారికి సహకరిస్తున్న స్థలాల యజమానుల పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# 9 వేల కోట్ల రూపాయలతో పటాన్ చెరు సమగ్ర అభివృద్ధి

- ఓటు అడిగే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపు

పటాన్ చెరువిశాలభారతి : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లలో చేపట్టిన ప్రగతిని గడప గడపకు వివరించి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

శుక్రవారం పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తలు, బూత్ కమిటీ నాయకులు, విద్యార్థి, యువత, సోషల్ మీడియా విభాగం ప్రతినిధుల సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మరింత ముందుకు సాగాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ విజయం ఎంతో కీలకమని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని, ప్రగతిని, సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రతి ఓటరు కు వివరించాల్సిన గురతర బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు.

**బిఆర్ఎస్ పార్టీలో చేరిన వావిలాల సర్పంచ్ నవనీత్ రెడ్డి..**

జిన్నారం మండలం వావిలాల గ్రామ సర్పంచ్ నవనీత్ రెడ్డి తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గుమ్మడిదల మండలం అనుకుంట గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం సభ్యులు తమ సంపూర్ణ మద్దతును ఎమ్మెల్యే జిఎంఆర్ కు తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








# ఘనంగా సెంట్రల్ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం

- తెలుగులో ఎంఏ చేసిన అభ్యర్థులకు గోల్డ్ మెడల్ బహూకరణ
- ముఖ్యంగా పాల్గొన్న తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళ సై

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం హైదరాబాద్ లోని గ్లోబల్ పీస్ ఆడిటోరియం, బ్రహ్మకుమారి శాంతి సరోవరంలో శుక్రవారం ఘనంగా జరిగింది.వైస్ ఛాన్సలర్ ఆచార్య బీజేరావు యూజీసీ చైర్మన్ ఆచార్య ఎం.జగదీశ్ కుమార్, యూనివర్సిటీ రెక్టార్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందరరాజన్ లు ముఖ్య అతిథుల గా పాల్గొన్నారు. ఎంఏ తెలుగులో దార్ల అబ్బాయి మెమోరియలగోల్డ్ మెడల్ని ఈ యేడాది బి.నవీన్ కుమార్ కి బహూకరించారు.ఈ సందర్భంగా నవీన్ ని తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అభినందించారు.

# టెక్నాలజీ కళశాలలో బతుకమ్మ సంబరాలు..

- తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయలను ప్రతీక దసరా
- ప్రిన్సిపాల్ ప్రో.సాయిలు



**సికింద్రాబాద్, విశాలభారతి:** యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ కాలేజి ఆవరణలో శుక్రవారం సాయంత్రం బతుకమ్మ సంబరాలు ప్రిన్సిపాల్ ప్రో.చింత.సాయిలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రో.సాయిలు మాట్లాడుతూ. తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయలకు మారుపేరు బతుకమ్మ సంబరాలు అన్నారు.ఓయూలో తమ విద్యార్థులకు ఉన్నత విద్య తో పాటుగా సాంస్కృతిక సంప్రదాయలకు పెద్దపీఠం వేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థినిలు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టెక్నాలజీ అధ్యాపకులు బసవరావు, రమేష్,హాయవదన, శ్రీను నాయక్,రాజాం, కవిత పాల్గొన్నారు.

# రవీందర్ యాదవ్ కు శుభాకాంక్షలు



**శేరిలింగంపల్లి విశాల భారతి** తెలంగాణ సోషియో కల్చరల్ అకాడమీ చైర్మన్ సి. రవీందర్ యాదవ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ప్రగతి భవన్ లో రాష్ట్ర మున్సిపల్ ఐటి శాఖ మంత్రి కేటీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు లను ఆయన కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సంద్భంగా మంత్రులు రవీందర్ యాదవ్ కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# విశాల భారతి
తెలుగు దినపత్రిక

vishalabharathi
Telugu Daily

GENERAL NEWS

www.vishalabharati.com
epaper:vishalabharati.com

04

శనివారం,
14 అక్టోబర్ 2023
హైదరాబాద్




మంత్రి శ్రీనివాస్ యాదవ్.ని నూతనంగా ఎన్నికైన బోయిన్పల్లి మార్కెట్ కమిటీ ఇన్చార్జి చైర్మన్ గా చింతల వేణుగోపాల్ రెడ్డి మరియు డైరెక్టర్లు దేశగొని శ్రీనివాస్ గౌడ్, సుశాంత్ రెడ్డి, మీనా భాస్కర్, రామకృష్ణ, నారాయణ, అజయ్ జెన్,జోహార్,తదితరులు పాల్గొన్నారు.



## ఆశీర్వదించండి..అవకాశం ఇవ్వండి

- **యువనేత నీలం మధు ముదిరాజ్**
- **ఎన్ఎంఆర్ యువసేనలో భారీ చేరికలు**

పటాన్ చెరువిశాలభారతి: సబ్బండ వర్గాల సంపూర్ణ మద్దతుతో ఎన్నికల బరిలో దిగుతున్నానని, ఆశీర్వదించి తనకు అవకాశం ఇవ్వాలని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ కోరారు. రామచంద్రపురం పట్టణం శ్రీనివాస్ నగర్ కాలనీకి చెందిన 200 మంది కాలనీ వాసులు ఏకే ఫౌండేషన్ చైర్మన్ అబ్దుల్ ఖదీర్ ఆధ్వర్యంలో ఎన్ఎంఆర్ యువసేనలో చేరారు. రామచంద్రపురంలోని రాయల్ మదీనా ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసులను సాదరంగా ఎన్ఎంఆర్ యువసేనలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల ప్రజలకు సంపూర్ణ న్యాయం చేయడమే లక్ష్యంగా తాను రాజకీయాల్లో కొనసాగుతున్నానన్నారు. గత నాలుగు ఏళ్లుగా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతున్నానని స్పష్టం చేశారు. సబ్బండ వర్గాల మద్దతుతో ఈనెల 16 నుంచి పటాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పాదయాత్రకు కదలివచ్చి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖాలీల్ పాషా, అబ్దుల్ నిసార్, ఇనాయత్, అంజద్, అమిత్, ఇలియాస్, ఫాతిమా బేగం, సత్యవతి, కిషోర్, సాయి కిరణ్, గణేష్, శివ, సాయి కృష్ణ, మహేష్, రవి, కృష్ణ, చింటూ, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ భారతి హోలీకేరీ

**రంగారెడ్డి, విశాలభారతి:**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా భారతి హోలీకేరీ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న నూతన జిల్లా పాలనాధికారికి అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా పాలనాధికారిని ఛాంబర్లో వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, భూపాల్ రెడ్డి, డిఆర్ఓ సంగీత, కలెక్టరేట్



ఏ.ఓ ప్రమీల, కలెక్టర్ కు పూల బొకేలు అందించి స్వాగతం పలికారు.





## అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా పాలన సాగిస్తాం

- **ఆరు గ్యారంటీల అమలుతో అన్ని వర్గాలకు న్యాయం..**
- **బోడుప్పల్ మూడో రోజు సాగిన గడప గడపకు కాంగ్రెస్..**
- **మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ తోటకూర వజ్రేష్ యాదవ్**

**బోడుప్పల్ ,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పాలన సాగిస్తామని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుతో అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు శుక్రవారం నాడు బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అధ్యక్షతన నగర పరిధిలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా బోడుప్పల్ లోని 21,9,10 డివిజన్లలలో పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకే నాడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. త్యాగాల ద్వారా ఏర్పాటైన తెలంగాణలో కేవలం కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నాడని అన్నారు.

**ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు న్యాయం......**

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేలా ఈ ఎన్నికలలో ప్రజలు బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుపల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్,తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిలు కొత్త ప్రభాకర్ గౌడ్,విశ్వం గుప్త,హైదరాబాద్ జిల్లా మాజీ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వరలక్ష్మి, సీనియర్ నాయుకులు నర్సింగ్ రావు గుప్త,బొమ్మక్ రమేష్,పోగుల వీర రెడ్డి ,దేవరకొండ వీరాచారి, చింతల శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్ గుప్త,తోటకూర అశోక్ యాదవ్, హరినాథ్ రెడ్డి,జ్ఞానేశ్వర్,తోటకూర రాజు యాదవ్,శ్రీనివాస్ రెడ్డి, తోటకూర విజయ్ యాదవ్, పులకండ్ల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పుగల ప్రశాంత్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరప్ప,అమరేందర్ రెడ్డి,మేకల శ్రీనివాస్ గౌడ్,రాపోలు రామస్వామి, చీరాల జంగయ్య,బోడుప్పల్ కార్పొరేషన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అఫ్జల్,ఏ రాములు,మధు గౌడ్,లింగం గౌడ్,గణేష్ నాయక్,సురేష్,అరవింద్, యూత్ నాయకులు సిలివేరి విజయ్ ,శ్రవణ్ రెడ్డి,గద్దం సాయి,జడిగే మహేష్,జడిగే వినోద్,భాస్కర్ రెడ్డి,చంద్ర రెడ్డి,వినయ్,అరుణ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.







## శేరిలింగంపల్లి వడ్డెర సంఘం జేఏసీ నూతన కమిటీ ఎన్నిక

**శేరిలింగంపల్లి విశాల భారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో దీప్తి శ్రీనగర్ లో వడ్డెరల సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో మియాపూర్, మదినగూడ, చందానగర్, పాపిరెడ్డి కాలనీ, గోపినగర్, బసవతారక నగర్, గౌలిదొడ్డి, గచ్చిబౌలి, సుభాష్ చంద్రబోస్ నగర్, స్టాలిన్ నగర్, ప్రశాంత్ నగర్, ఎల్లమ్మబండ వివిధ బస్తీల నుండి వడ్డెరలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పల్లపు యాదయ్య, ముదంగుల తిరుపతి, ముదంగుల మల్లేష్, జరిపేటి ఈశ్వర్, దండగుల రామకృష్ణ లు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న వడ్డెరలు కుల సంఘాలకు అతీతంగా,పార్టీలకు అతీతంగా అందరూ కలిసి ఏకతాటిపైకి వచ్చి కులం కోసం ప్రత్యేకంగా పనులు చేయాలని అన్నారు. కులం సమస్యలు పరిష్కరించే విషయంలో అందరి పాత్ర కీలకమని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్ ని కుల సంఘం సభ్యులకు అందరికీ అందే విధంగా ఈ కమిటీ పని చేయాలని సూచించారు.గత ప్రభుత్వాలు వడ్డెరలకు చేసింది ఏమీ లేదని, భవిష్యత్తులో వడ్డెరలకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వం స్థలం ఇచ్చి భవనం నిర్మించి ఇవ్వాలని, మొట్టమొదటి స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహం



అధికారికంగా ఏర్పాటు చేయాలని, వడ్డెరలను ఎస్టీ జాబితాలో కలపాలని, 50 సంవత్సరాలు దాటిన వారికి వెంటనే ప్రభుత్వ పింఛన్లు కల్పించాలని, పనిచేస్తున్న సందర్భంలో అనుకోకుండా ప్రమాదం జరిగి చనిపోతే, ప్రభుత్వం చనిపోయిన వ్యక్తి కుటుంబానికి 20 లక్షలు రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, జీవనోపాధి కోసం ఇప్పటికి కూడా చాలామంది రాళ్లు కొట్టుకొని బ్రతుకుతున్నారు కాబట్టి బండరాళ్లను డంపింగ్ చేసుకోవడానికి 5 ఎకరాల ప్రభుత్వ స్థలం ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగినది. ఈ సమావేశం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వడ్డెర సంఘం జేఏసీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జేఏసీ కమిటీ చైర్మన్ గా పల్లపు యాదయ్య, వైస్ చైర్మన్ లుగా ముదంగుల మల్లేష్, జరిపేటి ఈశ్వర్, కన్వీనర్ గా ముద్దంగుల తిరుపతి, సలహాదారులుగా దండుగుల రామకృష్ణ, శివరాత్రి యాదయ్య, కో కన్వీనర్ లుగా కొమ్మరాజుల రవికుమార్, మంజల చందు, మార్ల తిరుపతి, రాపేన హనుమంతు, దండగుల నరసింహ, మాధవరావు, కమలాపూర్ తాయప్ప, మంజల గంగాధర్, కమిటీ సభ్యులుగా బోదాసు ఎల్లయ్య, ఓర్సు సుబ్రహ్మణ్యం, కుంచాల సుధాకర్, రేపని కళ్యాణ్, వల్లెపు హనుమంతు, కొమరాజుల అనిల్ కుమార్, పూజారి శ్రీకాంత్, విడగొట్టి మల్లేష్ లను ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పల్లపు శ్రీను, వెంకటేష్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.